నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**సుందర్ పిచాయ్**
గూగుల్, ఆల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్‌కు ఐఐటీ-ఖరగ్‌పూర్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. అతను ఈ ఐఐటీలోనే చదివారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో జూలై 26న జరిగిన కార్యక్రమంలో ఆయనకు డాక్టర్ ఆఫ్ సైన్స్‌ను అందజేశారు.
**పద్మజ:** దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్‌గా పద్మజ జూలై 25న బాధ్యతలు చేపట్టారు. ఆమె ఈ బాధ్యతలను చేపట్టిన మొట్టమొదటి మహిళ కావడం విశేషం.

nipuna
Every Wednesday Free Supplement
03.
13 నవంబర్ 2024
పేజీలు 8

# ‘ఒకే మతం, ఒకే దేవుడు, ఒకే కులం’ నినాదాన్ని ప్రచారం చేసినవారు?

## సామాజిక నిర్మితి అంశాలు, ప్రభుత్వ విధానాలు

**1. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమానికి సంబంధించి సరికాని అంశం?**
1) తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల్లో ఇందిరమ్మ ఇండ్లు అనే కార్యక్రమం ఒకటి
2) ఇందిరమ్మ ఇండ్లు గృహనిర్మాణ కార్యక్రమం సమాజంలోని అట్టడుగు సామాజిక, ఆర్థిక వర్గాల నుంచి అర్హులైన కుటుంబాల గృహ అవసరాలను తీర్చడానికి రూపొందించిన ఒక సమగ్ర పథకం. ఈ పథకంలో భాగంగా 22.50లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా ఎంచుకొన్నారు
3) ఇందిరమ్మ ఇండ్లు గృహనిర్మాణ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ఒక్కో ఇంటి నిర్మాణానికి పూర్తి సబ్సిడీతో రూ. 8 లక్షల అందజేస్తుంది
4) ఇందిరమ్మ ఇండ్లు గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఇంటిస్థలం ఉన్న వారికి నియోజకవర్గానికి 3 వేల ఇళ్ల చొప్పున మొదటి సంవత్సరంలో 4.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకొన్నది

**2. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన మహాలక్ష్మి పథకం ద్వారా కలిగే ప్రయోజనం**
1) మహిళలకు స్వయం ఉపాధిని కల్పించడం
2) మహిళలకు సాంకేతిక విద్యను అందించడం
3) మహిళల్లో 100 శాతం అక్షరాస్యతను సాధించడం
4) మహిళలకు రూ.500లకు ఎల్‌పీజీ సిలిండర్‌ను అందించడం

**3. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కమిటీలో సభ్యులు కానివారు?**
1) సమీపంలోని మహిళా స్వయం సహాయక సంఘాలు
2) స్లమ్ లెవల్ ఫెడరేషన్ సమూహాలు
3) స్థానిక సంస్థల సభ్యులు
4) జిల్లా విద్యాశాఖ అధికారి

**4. తెలంగాణ మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రారంభించిన అంగన్‌వాడీ హెల్ప్ లైన్ నంబర్?**
1) 155209 2) 155308
3) 155205 4) 144209

**5. MEPMA దేనికి సంబంధించింది?**
1) పట్టణ ప్రాంతంలో ఉపాధి కల్పన మిషన్
2) పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన మిషన్
3) గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన మిషన్
4) గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి కల్పన మిషన్

**6. గృహజ్యోతి కార్యక్రమానికి సంబంధించి సరైన అంశం?**
1) ఈ పథకం ద్వారా గ్రామీణ పేదలకు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సదుపాయాన్ని కల్పిస్తున్నది
2) ఈ పథకం ద్వారా తెల్లరేషన్ కార్డును కలిగి ఉన్న కుటుంబానికి గృహ అవసరాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తున్నది
3) ఈ పథకం ద్వారా పేద మహిళా పారిశ్రామికవేత్తలకు చిన్న చిన్న పరిశ్రమలకు అవసరమైన స్థాయిలో నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తున్నది
4) ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తున్నది

**7. గిగ్ కార్మికులు?**
1) యజమాని – ఉద్యోగి వంటి సంప్రదాయ పద్ధతి బయట జీవనోపాధి కోసం పనిచేసే కార్మికులు
2) బొగ్గు గనుల్లో పనిచేసే సాంకేతిక నైపుణ్యం గల కార్మికులు
3) ఆన్‌లైన్ పద్ధతిలో సరకులను గమ్యస్థానాలకు చేర్చే కార్మికులు
4) మెట్రోపాలిటన్ సిటీలో ఐటీ సెక్టార్‌లో పనిచేసే కార్మికులు

**8. 2023-24లో తెలంగాణలో సేవా రంగంలో మహిళల శాతం?**
1) 63.96 2) 64.85
3) 65.60 4) 60.86

**9. తెలంగాణ డయాగ్నస్టిక్స్ పథక లక్ష్యం?**
1) ప్రజలకు స్నేహపూర్వక వైద్య సేవలను అందించడం
2) పేదలకు పోషకాహారాన్ని అందిచండం
3) పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడం
4) పేదలకు అవసరమైన ఔషధాలను ఉచితంగా అందించడం

**10. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల చట్టాలను అమలు చేయడానికి , మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నివారించడానికి ఏర్పాటు చేసిన సంస్థ?**
1) తెలంగాణ నార్కోటిక్ బ్యూరో
2) తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో
3) తెలంగాణ నార్కోటిక్ ఇల్లీగల్ ట్రాన్స్‌పోర్ట్ బ్యూరో
4) తెలంగాణ నార్కోటిక్ ఇరాడికేషన్ బ్యూరో

**11. ఫ్లోరోసిస్ అనేది?**
ఎ. సామాజిక ఆరోగ్య సమస్య
బి. ఎండమిక్ ఆరోగ్య సమస్య
సి. సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక ఆరోగ్య సమస్య
**పై వాటిలో సరైనదాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ, బి సరైనవి, సి తప్పు
3) ఎ, బి, సి సరైనవి
4) ఎ తప్పు, బి, సి సరైనవి

**12. ప్రపంచీకరణ నేపథ్యంలో శ్రామికులు ఒక దేశం నుంచి మరొక దేశానికి వలస పోవడాన్ని ఏమంటారు?**
1) అంతర్జాతీయ వలస
2) అంతర్గత వలస
3) సీమాంతర శ్రామిక వలస
4) ఇంటర్‌కాంటినెంటల్ మైగ్రేషన్

**13. రాజ్యాంగ నిబంధనలు, అంశాలను జతపర్చండి?**

| | |
|---|---|
| ఎ. 25 | 1. మత సంస్థల ఆదాయంపై పన్నులు విధించరాదు |
| బి. 27 | 2. మైనారిటీ విద్యా సంస్థల ఏర్పాటు |
| సి. 29(2) | 3. వ్యక్తి తన అంతరాత్మ ప్రబోధం మేరకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు |
| డి. 30 | 4. ప్రభుత్వ విద్యా సంస్థలు, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందే విద్యా సంస్థల్లో కుల, మత, జాతి, భాషాపరమైన వివక్ష చూపరాదు |

1) ఎ-1, బి-4, సి-2, డి-3 2) ఎ-4, బి-2, సి-1, డి-3
3) ఎ-3, బి-1, సి-4, డి-2 4) ఎ-1, బి-2, సి-3, డి-4

**14. సరికాని అంశాన్ని గుర్తించండి?**



1) బాలల జాతీయ విధానం- 1975
2) బాలల జాతీయ కార్యాచరణ ప్రణాళిక- 2005
3) సమీకృత బాలల రక్షణ సేవలు- 2009
4) ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు- 2021

**15. పార్శీల వివాహం, విడాకుల చట్టం- 1936 ప్రకారం భార్యాభర్తలు విడాకులు పొందడానికి సిద్ధమైనప్పుడు న్యాయపరమైన ఆదేశాలు జారీ అయినప్పటి నుంచి కనీసం ఎంత కాలం వారిద్దరు విడిగా జీవించాలి?**
1) 6 నెలలు 2) ఒక సంవత్సరం
3) రెండు సంవత్సరాలు
4) మూడు సంవత్సరాలు

**16. భారతీయ వారసత్వ చట్టం- 1925**
1) క్రైస్తవ స్త్రీలకు ఆస్తిహక్కును కల్పించింది
2) ముస్లిం మహిళలకు ఆస్తి హక్కును కల్పించింది
3) హిందూ మహిళలకు ఆస్తి హక్కును కల్పించింది
4) పార్శీ మహిళలకు ఆస్తి హక్కును కల్పించింది

**17. మండల్ కమిషన్ సిఫారసుల్లో సరికానిది?**
1) కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయాన్ని పొందుతున్న ప్రైవేట్ సంస్థలు కూడా ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించాలి
2) ఓబీసీలకు చెందిన అభ్యర్థి ప్రతిభ ఆధారంగా ఓపెన్ కేటగిరీలో ఉద్యోగం పొందితే ఆ అభ్యర్థిని 27 శాతం రిజర్వేషన్ వాటా పరిధిలోకి చేర్చరాదు
3) జాతీయం చేసిన బ్యాంకుల నియామకాల్లో కూడా ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పించాలి
4) కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్లలో నామినేటెడ్ పదవుల నియామకంలో కూడా ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**18. ఒకే మతం, ఒకే దేవుడు, ఒకే కులం అనే నినాదాన్ని ప్రచారం చేసిన వారు?**
1) జ్యోతిరావు పూలే
2) సావిత్రిబాయి పూలే
3) రామస్వామి నాయకర్
4) శ్రీనారాయణ గురు

**19. అంబేద్కర్‌తో సంబంధం లేని పత్రిక?**
1) మూక్ నాయక్
2) బహిష్కృత భారత్
3) జనతా 4) సంఘర్ష్ భారత్

**20. అంబేద్కర్ ప్రేరణలో నాటి హైదరాబాద్ సంస్థానంలో దళితుల సంక్షేమం, రక్షణ కోసం 1938లో బీఎస్ వెంకట్రావ్ స్థాపించిన సంస్థ?**
1) స్టేట్ డిప్రెస్‌డ్ క్లాసెస్ అసోసియేషన్
2) స్టేట్ డిప్రెస్‌డ్ సెక్షన్స్ ఫోరం
3) ది హైదరాబాద్ దళిత్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్
4) ది హైదరాబాద్ దళిత్ పోషిత్ మహాసభ

**21. స్టేట్‌మెంట్స్**
1) రాజ్యాంగ నిబంధన 342 షెడ్యూల్డ్ తెగల గుర్తింపునకు సంబంధించింది
2) రాజ్యాంగ నిబంధన 366(25)లో షెడ్యూల్డ్ తెగ అనే పదాన్ని నిర్వచించడం జరిగింది
**పై వాటిలో సరైనదాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**22. తమిళనాడులో బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడేందుకు, అణగారిన వర్గాలను చైతన్యం చేసే లక్ష్యంతో 1916లో టీఎం నాయక్, త్యాగరాజన్ మద్రాస్‌లో ఏర్పాటు చేసిన సంస్థ?**
1) ది సౌత్ ఇండియన్ డిప్రెస్‌డ్ అసోసియేషన్
2) ది సౌత్ ఇండియన్ లిబరల్ ఫెడరేషన్
3) ది సౌత్ ఇండియన్ అసోసియేషన్ ఫర్ డిప్రెస్‌డ్ క్లాసెస్
4) ది అసోసియేషన్ ఫర్ వల్నరబుల్ సెక్షన్స్

**23. మావోయిస్టు సిద్ధాంతం, కమ్యూనిస్ట్ భావజాలంతో నాగాలాండ్‌లో సోషలిస్ట్ ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంతో 1979లో ఏర్పాటైన సంస్థ?**
1) నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్
2) సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్
3) నాగాలాండ్ సోషలిస్ట్ కౌన్సిల్
4) సోషలిస్ట్ కంట్రీ ఫర్ నాగాలాండ్

**24. మహిళలకు సూక్ష్మరుణాలను అందించే లక్ష్యంతో ఏర్పాటైన జాతీయ స్థాయి ఆర్థిక సంస్థ?**
1) జాతీయ మహిళా కోశ్
2) రాష్ట్రీయ మహిళా కోశ్
3) మహిళా శక్తి సదన్

## టీజీపీఎస్‌సీ గ్రూప్-2, 3 & సీడీపీవో

4) మహిళా స్వశక్తికారణ్

**25. పేద మహిళలకు సంప్రదాయ రంగాల వృత్తుల్లో నైపుణ్యాలను పెంపొందించడం, వృత్తిపరంగా ఉపయోగపడే ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?**
1) సపోర్ట్ టు ట్రైనింగ్ అండ్ పార్లమెంట్ ప్రోగ్రామ్ ఫర్ ఉమెన్
2) సపోర్ట్ టు ట్రైనింగ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఫర్ ఉమెన్
3) సపోర్ట్ టు ట్రైనింగ్ అండ్ హ్యూమన్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఫర్ ఉమెన్
4) సపోర్ట్ టు స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ పోగ్రామ్ ఫర్ ఉమెన్

**26. జాతీయ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించిన సంవత్సరం?**
1) 2001 2) 2002
3) 2003 4) 2004

**27. వికలాంగుల హక్కుల చట్టం- 2016 ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?**
1) 2017, ఏప్రిల్ 19
2) 2016, ఏప్రిల్ 19
3) 2017, జనవరి 11
4) 2016, మే 11

**28. ప్రధాన మంత్రి ఇన్నోవేటివ్ లెర్నింగ్ ప్రోగ్రామ్- 2019 ఎవరికి సంబంధించింది?**
1) మహిళా పారిశ్రామికవేత్తలకు
2) దళిత పారిశ్రామికవేత్తలకు
3) 9 నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులకు 4) వికలాంగులకు

**29. గ్రామీణ భారతదేశ అభివృద్ధికి కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే లక్ష్యంతో 2014లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?**
1) ఉన్నత్ గ్రామీణ్ భారత్
2) ఉన్నత్ భారత్ అభియాన్
3) ఉన్నత్ గ్రామీణ్ అభియాన్
4) ఉన్నత్ అభియాన్ గ్రామీణ్

**30. బాలలకు ఆర్థిక బాధ్యతను కల్పించే లక్ష్యంతో 2015లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?**
1) సుకన్య రక్షణ్ యోజన
2) సుకన్య యోజన
3) సుకన్య సమృద్ధి యోజన
4) సుకన్య పరిరక్షణ్ యోజన

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-4, | 3-4, | 4-1, |
| 5-2, | 6-2, | 7-1, | 8-1, |
| 9-1, | 10-2, | 11-2, | 12-3, |
| 13-3, | 14-1, | 15-4, | 16-1, |
| 17-4, | 18-4, | 19-4, | 20-1, |
| 21-3, | 22-2, | 23-1, | 24-2, |
| 25-1, | 26-1, | 27-1, | 28-3, |
| 29-2, | 30-3. | | |

**నూతనకంటి వెంకట్**
పోటీపరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
తెలంగాణ గ్రూప్-1
అధికారుల సంఘం
9849186827

